శనివారం 03 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com

శనివారం 03 ఆగస్టు 2024





నీ అమ్మ, తోలు తీస్తా నా కొడుకుల్లారా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై రెచ్చిపోయిన దానం 2లో



నాతో సెక్స్ చేస్తావా లేదా ఫ్లైట్ డోర్ ఓపెన్ చేయమంటావా..?.. మహిళా సిబ్బందిపై వ్యక్తి 'వికృత' ప్రవర్తన 3లో



డబుల్ ధమాకా... ముందుగా వధువు అత్తతో సెక్స్ .. ఆ తర్వాతే పెండ్లంట? 3లో



మోదీ పాపులారిటీకి ఎదురులేదు.. గ్లోబల్ లీడర్స్ జాబితాలో ఫస్ట్ ప్లేస్.. 3లో

# నిరుద్యోగులకు అలెర్ట్



- అక్టోబర్‌లో ఏఈఈ, నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్..
- జాబ్ క్యాలెండర్ ప్రకటించిన భట్టి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నెరవేర్చేందుకు ముందే చెప్పినట్లు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నట్లు వివరించారు. జాబ్ క్యాలెండర్ గురించి ముందే ప్రకటించినట్లు అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షలు వాయిదా పర్వాలతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశామన్న భట్టి, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాల ప్రకటనలు రద్దు కావడం, వాయిదా వేయడం, ప్రశ్నా పత్రాల లీకేజీలు, పరీక్షల తేదీలు ఓవర్ లాప్ వంటి అనేక ఇబ్బందులు ఉద్యోగార్థులు పడ్డారని పేర్కొన్నారు. "రాష్ట్రమంతా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీయువకుల ఆశలను నిజం చేయటం కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీ మేరకు, మేము ప్రభుత్వంలోకి రాగానే నిరుద్యోగులకు బాసటగా ఉద్యోగాలను నియమించే ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాం. అదేవిధంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేస్తాం. తద్వారా నిరుద్యోగ యువతీయువకులకు పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో తేదీలతో సహా ముందుగానే క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నామపి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గ్రూప్ -1 నోటిఫికేషన్‌లో అదనంగా 60 పోస్టులు జోడించి 563 ఖాళీల కోసం కొత్తగా నోటిఫికేషన్ జారీ చేశామని, ఫలితాలు ప్రకటించినట్లు పేర్కొన్నారు. గ్రూప్ -1, గ్రూప్ - 2, గ్రూప్- 3 పరీక్షల మధ్య తగిన సమయం లేకపోవడంతో నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబరుకు వాయిదా వేశామన్నారు. అక్టోబర్‌లో మరో గ్రూప్-1 నోటిఫికేషన్, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. అదే నెలలో ఏఈఈ సహా ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఉంటుందని, నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ వేస్తామని స్పష్టం చేశారు.

## క్రీడాకారులకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్

### అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** హర్యానా, పంజాబ్‌లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలపై అధ్యయనం చేసి తెలంగాణలో ఇంప్లిమెంట్ చేయాలని నిర్ణయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన రేవంత్ రెడ్డి... క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టే చర్యలను వివరించారు. హర్యానా, పంజాబ్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టేమంచి చర్యలపై కచ్చితంగా అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఆ ఇద్దరికీ గ్రూప్ 1 ఉద్యోగాలు**

రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనట్టుగా ఈసారి బడ్జెట్‌లో క్రీడలకు భారీగా కేటాయింపులు చేశామన్నారు రేవంత్‌రెడ్డి. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడలను ప్రోత్సహించాలని రూ.321 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. చదువులోనే కాదు క్రీడల్లోరాణిస్తే ఉన్నత ఉద్యోగం వస్తుందని కుటుంబ గౌరవం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. దీన్ని రుజువుచేసేందుకే నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు.

**కష్టమైనా ఉన్నత ఉద్యోగాలు**

ఈ ఇద్దరు క్రీడాకారులనకు ఆ హెూదా ఉద్యోగాలు ఇచ్చేందుకు రూల్స్ అడ్డొచ్చినా కొన్ని సవరణలు చేసి మరీ వారిని ప్రోత్సహించామన్నారు రేవంత్. వీళ్లను ఆదర్శంగా తీసుకొని మరికొందరు క్రీడాకారులు దేశం తరఫున ఆడాలని ఆకాంక్షించారు. చదువుకుంటేనే ఉన్నత ఉద్యోగాలు వస్తాయనే భ్రమల నుంచి తల్లిదండ్రులను తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఏ స్థాయి క్రీడల్లో ఏ మెడల్ , ట్రోఫీలు సాధించిన వారికి ఎలాంటి ప్రోత్సహకాలు ఇవ్వాలనేది అధ్యయనం చేస్తామని తెలిపారు. వారి ప్రతిభను బట్టి వారికి భూమి, ఉద్యోగం, నగదు ప్రోత్సాహకాలు ప్రభుత్వం తరుపున ఇస్తామని మాట ఇచ్చారు.

**సలహాలు ఇస్తాం: కేటీఆర్**

ప్రభుత్వం తీసుకొస్తామన్న స్పోర్ట్స్ పాలసీ కోసం తమ సలహాలు సూచలు కచ్చితంగా ఇస్తామన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. తెలంగాణలోని ప్రతి గ్రామంలో తమ ప్రభుత్వం గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. వాటిని కాస్త రిపేర్ చేసి వాడుకుంటే బాగుంటుందని సూచన చేశారు. గ్రామీణ క్రీడా ప్రాంగణాలను బాగు చేసి వాటిని కూడా మెయింటెన్ చేయాలని సలహా ఇచ్చారు.



## నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ

### మల్లికార్జుననగర్‌లో రూ.80లక్షలతో సీసీ రోడ్డు పనులు

### ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 2:** అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లకు మహర్దశ పట్టుకుంది. మెయిన్ రోడ్ల తో పాటు బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా రోడ్లను అద్దం లా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. శుక్రవారం బాగ్ అంబర్ పేట డివిజన్ మల్లికార్జుననగర్ లో రూ. 80 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా వేయనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. .అనంతరం ఆయా బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ ప్రవీణ్, ఏఈ మాజిద్, ఏఈ సౌమ్య, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, డివిజన్ బీఆర్ ఎస్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గోల్నాక కనకదుర్గమ్మ, బంగారు మైసమ్మకు మారు బోనం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 2:** గోల్నాక డివిజన్ లోని కనకదుర్గమ్మ, బంగారు మైసమ్మ ఆలయంలో శుక్రవారం మారు బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ హాజరై .. అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అసెంబ్లీ సమావేశాలు వాయిదా.. ఐదు బిల్లులకు ఆమోదం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. తొమ్మిది రోజుల పాటు అనేక విషయాలపై సభలో వాడివేడీ చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో మొత్తంగా ఐదు బిల్లులకు ఆమోదం లభించింది. దాదాపు 32 ప్రశ్నలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. 65 గంటల 33 నిమిషాల పాటు నిర్వహించగా.. రెండు ప్రశ్నలపై స్వల్పకాలిక చర్చ చేశారు. కాగా, ఈ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 2,91,191 కోట్లతో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు.

# సర్కార్ బడిలో చదివాను

## అని చెప్పేందుకు గర్వంగా ఉంది

### సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. టీచర్లు తేనేటీగల లాంటి వాళు ... వాళ్లు ఎవరి జోలికి వెళ్లరు.. ఇక వాళ్ల జోలికి వెళితే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే విద్యావిధానం బాగుపడుతుందని ఆశించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య సహా అనేకమందికి సరైన గౌరవం దక్కలేదని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు వినేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే అని అన్నారు. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే 24వేల మంది పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు హయాంలో టీచర్లకు చాలా గౌరవం ఉండేదని గుర్తుచేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. గుంటూరు, పూణెలో చదివానని ఒకాయన అసెంబ్లీలో చెప్పారు. కానీ నేను ప్రభుత్వ పాఠశాలలో చదివాను అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాను అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ టీచర్లు చదువు చెబితేనే తాను ఈ స్థాయికి వచ్చానని తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన దూసరి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 2: నల్లకుంట డివిజన్ తిలక్ నగర్ కు చెందిన రుక్కు భాయి అనారోగ్యంతో బాధ పడుతూ ఓ ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిది. ఆమెకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ. 25 వేల విలువగల చెక్కును శుక్రవారం కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు సిఫారసు లేఖలతో ఈ చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు.



## గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** ఎమ్మెల్యేలు చేపట్టిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను అసెంబ్లీ సాక్షిగా మోసం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, కేటీఆర్ మధ్య వాగ్వాదం నెలకొంది. అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపే హక్కు లేదా.. ఇదేనా ప్రజాపాలన అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీసులను ప్రశ్నించారు. వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని బస్సులో తరలించారు. కాగా బస్సులోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఆయన చెప్పారని.. రెండు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలని.. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పకుండా రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బీఆర్ఎస్ పడుతుందని చెప్పారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా తప్పకుండా వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 03 ఆగస్టు 2024



## ధరణి ఎప్పుడు మారుస్తారని ప్రజలు అడుగుతున్నారు..మంత్రి సీతక్క

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** ధరణి ఎప్పుడు మారుస్తారు అని ప్రజలు అడుగుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. పాత పెపర్ల పేరుతో.. ఇప్పుడు పట్టా మా పేరు మీద ఉంది అని వస్తున్నారని మండిపడ్డారు. కాస్తు కాలమే లేకుండా చేశారు మీరని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్ఓ లు తప్పులు చేస్తున్నారు అని తీసేశారని.. మరి సెట్ చేశారా? ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇచ్చిన భూములు కూడా లాక్కున్నారు మీరు..సిలింగ్ యాక్ట్ తుంగలో తొక్కారని అన్నారు. ఫార్మ్ హౌజ్ ల పేరుతో యాక్ట్ కి తూట్లు పొడుస్తున్నారని సీతక్క మండిపడ్డారు. ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు బంధు ఒకరికి దున్నేటోరు ఏమో మరొకరు రికార్డులో మార్చుకుందామన్న దాదాపు ధరణి వచ్చినప్పటి నుంచి ట్రై చేస్తున్నాడని అన్నారు.



## మా భార్యలు కాపురానికి వచ్చేలా చూడండి సార్..

### మామపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అల్లుళ్లు




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 2: ఏ తండ్రి అయినా సరే బిడ్డలకు పెళ్లి చేసి అత్తారింటికి పంపిస్తాడు. మెట్టింట్లో భర్తతో సంతోషంగా ఉండాలని అనుకుంటాడు. కానీ ఓ తండ్రి మాత్రం తన ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు అయినా సరే ఇంట్లోనే ఉంచుకున్నాడు. తమ భార్యలను కాపురానికి పంపించాలని అల్లుళ్లు ఎంతగా బతిమిలాడిన వినిపించుకోకుండానే వారిపైనే బెదిరింపులకు పాల్పడ్డాడు. మామ వేధింపులతో కుంగిపోయిన ఇద్దరు అల్లుళ్లు.. తమ భార్యలను కాపురానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఏలూరుకు చెందిన బూరుగడ్డ శ్రీనివాస రామానుజ అయ్యంగార్‌కు ఇద్దరు కుమార్తెలు. 2015లో పెద్ద కుమార్తెను గుజరాత్‌లో ఉద్యోగం చేస్తున్న పవన్‌కు ఇచ్చి పెళ్లి చేశాడు. కానీ పెళ్లయిన రెండేళ్లకే కుమార్తెను తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకున్నాడు. ఇక రెండో కుమార్తెకు విజయవాడకు చెందిన శేషసాయితో ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహం జరిపించాడు. అయితే చిన్న కుమార్తెను కూడా కాపురానికి పంపించకుండా ఇంటి దగ్గరే పెట్టుకున్నాడు. ఇదేంటి మా భార్యలను కాపురానికి పంపించడం లేదని అల్లుళ్లు ఎంతగా అడిగినా ఆ మామ వినిపించుకోవడం లేదు.తమ భార్యలను కాపురానికి పంపించాలని పదే పదే అడుగుతుండటంతో అల్లుళ్లనే ఆ మామ బెదిరిస్తున్నాడు. మళ్లీ తన ఇంటికి వస్తే తనను వేధిస్తున్నారని అక్రమ కేసులు పెడతానని వేధిస్తున్నాడు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ ఇద్దరు తోడళ్లుల్లు ఏలూరు కలెక్టరేట్ మెట్లు ఎక్కారు. కలెక్టర్ ముందు తమ బాధను వెల్లగక్కారు. ఈ మేరకు ఓ వినతి పత్రం రాసి కలెక్టర్‌కు అందజేశారు. అంతేకాకుండా ఓ బ్యానర్ కట్టుకుని నిరసన కూడా చేపట్టారు.

## నీ అమ్మ, తోలు తీస్తా నా కొడుకుల్లారా..!

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై రెచ్చిపోయిన దానం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దురుసు ప్రవర్తన చూపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై బూతులతో రెచ్చిపోయారు. నీ అమ్మ.. మిమ్మల్ని బయట తిరగనివ్వా అంటూ స్పీకర్ ముందే వార్నింగ్‌లు ఇచ్చారు. అయితే దానం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులతో పాటు ఇతర శాసనసభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో దిగొచ్చి క్షమాపణలు చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కార్యక్రమాలపై సభలో శుక్రవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చను ప్రారంభించిన దానం నాగేందర్.. బీఆర్ఎస్ సభ్యులను పరుష పదజాలంతో దూషించారు. 'హే మూసుకోవోయ్.. నీ అమ్మ.. బయటకూడా తిరగనియ్య కొడకా మిమ్మల్ని.. ఏమనుకుంటున్నారా మీరు నీ యమ్మ.. తోలుతీస్తా ఒక్కొక్కడిది.. అరేయ్' స్పీకర్ ముందే బెదిరింపులకు



దిగారు. దానం నాగేందర్ బూతులు మాట్లాడటంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. ఈ క్రమంలోనే మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ కూడా దానం నాగేందర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నీ అమ్మ అని మాట్లాడటం కరెక్ట్ కాదని హితవు పలికారు. సభలో ఎవరూ నోరు జారవద్దు.. సహనంతో ఉండాలని సూచించారు. జనాలకు రాంగ్ మెసేజ్ వెళుతుందని.. ఆ వ్యాఖ్యలపై దానం నాగేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభ్యుల నుంచి తీవ్రమైన స్పందన రావడంతో దానం నాగేందర్ దిగొచ్చారు. అమ్మ అనేది హైదరాబాద్‌లో తరచూ వాడుతుంటారని.. అది బూతు కాదని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. అయితే మళ్లీ స్పీకర్ జోక్యం చేసుకోవడంతో దానం నాగేందర్ క్షమాపణలు చెప్పారు. ఎవరినైనా బాధ పెట్టి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నా అని అన్నారు.తానెప్పుడూ పరిధి దాటలేదని.. తన పనితీరు గురించి అందరికీ తెలుసని అన్నారు.

## ఎజెండా ఒకటి.. సభలో మరొకదానిపై చర్చ.. శాసనసభలో ప్రతిపక్షాలు ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2: శాసనసభ ఎజెండాను అర్ధరాత్రి ఇవ్వడం పట్ల ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఎజెండా ఒకటి ఇస్తున్నారు, సభలో మరొకదానిపై చర్చ నిర్వహిస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ అంశంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో ప్రస్తావించారు.

ఒక్క పొలిటికల్ పార్టీ కోరికల మీద, ఇష్టం మీద అసెంబ్లీ నడవకూడదు.. అందరిని పరిగణలోకి తీసుకోవాలి అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రభుత్వానికి సూచించారు. ప్రతి రోజు మాకు ఎజెండా ఒంటి గంటకు వస్తుంది.. మొన్న మాత్రం 1:40 గంటలకు వచ్చింది. అప్పుడు వస్తే సబ్జెక్ట్ మీద మేం ఎప్పుడు ప్రిపేర్ కావాలి. 25 ఏండ్ల నా అనుభవంలో ఇలా సభ జరగడం నేను ఎప్పుడు చూడలేదు అని అక్బరుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. శాసనసభ ఎజెండాపై అక్బరుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సమర్థించారు. ఎజెండా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. శాసనసభ ఎజెండాపై మిత్రపక్షంగా మీరు కూడా స్పందించకపోతే ఎలా అని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కోరారు. మీకు ఎజెండా అయిన వస్తుంది.. మాకు అది కూడా రావడం లేదంటూ అక్బరుద్దీన్ ఓవైసీతో కూనంనేని సాంబశివరావు అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మాజీ మంత్రి బొత్స

### విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బెదిరింపులను ధీటుగా ఎదుర్కోవాలి : వైఎస్ జగన్




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 2: ఉమ్మడి విశాఖపట్నం స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ బెదిరింపులకు పాల్పడే అవకాశముందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి విశాఖ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లోనూ మెజారిటీ లేకపోయినా ప్రలోభాలు, బెదిరింపులు, కుట్రలతో గెలిచేందుకు చేసే ప్రయత్నాలను ధీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

విశాఖ జిల్లాలో వైసీపీకి భారీ మెజార్టీ ఉందని పేర్కొన్నారు. గెలువలేమని తెలిసినా కూడా చంద్రబాబు అభ్యర్థిని నిలబెడుతారని అన్నారు. పార్టీ నాయకుల అభిప్రాయాల మేరకు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులంతా ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

## మహిళా-శిశు సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు..!

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 2: ఏపీ సచివాలయంలో మహిళా- శిశు సంక్షేమ శాఖపై శుక్రవారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై ఆరా తీశారు. 2014లో ప్రవేశ పెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని లాంటి పథకాల



స్థితిగతులను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. ఇక, రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని.. అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా.. మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8, 311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని.. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12, 496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలు పెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయి.. మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు.

## శాసనసభ దుశ్శాసన సభగా మారింది

### ఇదేనా పిల్లలకు నేర్పేది.. హరీశ్‌రావు ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2: తెలంగాణ శాసనసభ దుశ్శాసనసభగా మారిందని బీఆర్ఎస్ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా శాసనసభలో వ్యవహారాలు నడుస్తున్నాయని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దానం నాగేందర్ అసభ్య పదజాలంతో మాట్లాడటంపై ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కే గౌరవం ఇదేనా అని హరీశ్ రావు ప్రశ్నించారు. నిన్న మహిళా శాసనసభ్యులను పట్టుకుని నోటితో ఉచ్ఛరించలేని భాషలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మాట్లాడారని గుర్తుచేశారు. నిన్న మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచారని%ౌ% ఇవాళ ఈ దేశంలోని మహిళామూర్తులు, కన్నతల్లులను అవమానపరిచేలా శాసనసభలో సభ్యులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సభా నాయకుడే సభలో ఉండి ఈరకంగా బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యేలను తిట్టించే ప్రయత్నం చేయడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు.

## ఏపీలో కొత్త మద్యం పాలసీ

### నాలుగు కమిటీలతో 6 రాష్ట్రాల్లో అధ్యయనం



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 2: ఏపీ రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఈ పాలసీ పూర్తి రూపకల్పనపై వేగంగా అడుగులు వేస్తోంది. ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్న మద్యం పాలసీలను అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులతో కూడిన నాలుగు కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీల్లో అధికారులు సభ్యులుగా పని చేయనున్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళలో పర్యటించి అక్కడ కొనసాగుతున్న మద్యం పాలసీలను అధ్యయనం చేయనున్నారు. పూర్తి పరిశీలన అనంతరం నివేదిక రూపొందించనున్నారు. ఈ నెల 12న ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.

## అసెంబ్లీలో మేం ఎలాంటి వీడియోలు

### తీయలేదు.. సభకు తెలిపిన కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 2: : ప్రతిపక్ష సభ్యులు అసెంబ్లీలో వీడియోలు తీశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ నిర్వహణ సమయంలో మేం ఎలాంటి వీడియోలు తీయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించేలా చట్టాలు వస్తున్నాయి. కేంద్రం తీసుకొస్తున్న కొన్ని చట్టాల వల్ల పోలీసు రాజ్యం వచ్చే ప్రమాదం ఉందని కొన్ని సవరణలు తీసుకువస్తే బాగుంటుందని సూచించాం తప్ప ఇంకో మాట మాట్లడలేదు. వారు (మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉద్దేశించి) ఇంకో మాట అన్నారు.. అక్కడ్నుంచి వీడియోలు తీశారని.. మా వైపు నుండి అలాంటిది ఏమీ జరగలేదు అని కేటీఆర్ తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శనివారం 03 ఆగస్టు 2024


# భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 2: గత కొన్ని రోజులుగా జీవనకాల గరిష్ఠాలను తాకుతూ దూసుకెళ్లిన భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం కళ తప్పింది. స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలు నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 885 పాయింట్లు నష్టపోయి 80,981 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా అదే బాటలో 293 పాయింట్ల నష్టంతో 24,717 వద్ద ముగిసింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం, తద్వారా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. దాంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు కూడా కుదుపులకు గురయ్యాయి. హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభాలు అందించాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, విప్రో, జేఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి.




## రాష్ట్రపతి అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 2: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన గవర్నర్ల సదస్సు ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ సదస్సును రాష్ట్రపతి భవన్‌లో ముర్ము శుక్రవారం ప్రారంభించారు. ఈ గవర్నర్ల సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హాజరయ్యారు. పలువురు కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల గవర్నర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో కీలక నిర్ణయాలపై చర్చ జరుగుతోంది. దేశంలోని పలు కీలక అంశాలపై రెండు రోజులపాటు చర్చలు జరగనున్నాయి. నూతన నేర, న్యాయ చట్టాలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, గిరిజన ప్రాంతాల అభివద్ధి , వెనుకబడిన జిల్లాలు- సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిలో గవర్నర్ల పాత్రపై వంటి ప్రధాన అంశాలపై చర్చ కొనసాగుతోంది. ఇక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టాక ముర్ము పాల్గొంటున్న మొదటి గవర్నర్ల సదస్సు ఇదేకావడం విశేషం.

# వయనాద్‌లో వందకు పైగా ఇండ్లు నిర్మిస్తాం


### బాధితులకు రాహుల్ గాంధీ భరోసా



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 2: వయనాద్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఉదంతంలో ఇప్పటివరకూ 300 మందికి పైగా మరణించారు. వయనాద్ ఘటన హృదయ విదారకమని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. తాను నిన్నటి నుంచి వయనాద్‌లోనే ఉన్నానని, ఇది భయానక విషాద ఘటన అని తాము ఇక్కడ అధికారులతో సమావేశమై పరిస్థితి సమీక్షిస్తున్నామని చెప్పారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎంతకు చేరవచ్చు, దెబ్బతిన్న గృహాల వివరాలు, నష్టాన్ని తగ్గించేందుకు, సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయడంపై తమ వ్యూహాన్ని అధికారులు తమకు వివరించారని రాహుల్ తెలిపారు. తాము ఎలాంటి సాయం చేసేందుకైనా వెనుకాడమని, ఇక్కడే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తామని వివరించామని చెప్పారు. కాంగ్రెస్ కుటుంబం ఇక్కడ 100కుపైగా ఇండ్లను బాధితులకు నిర్మించి ఇస్తుందని, ఇది బాధితులకు తాము ఇస్తున్న భరోసా అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇంతటి విషాదాన్ని కేరళ ముందెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర సీఎంతో కలిసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఇది భిన్నమైన విషాదమని దీని నుంచి బయటపడేందుకు వినూత్న వ్యూహంతో ప్రణాళికా బద్ధంగా సహాయ, పునరావాస కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. ఇక అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వయనాద్ జిల్లాలో పర్యటించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో బాధిత కుటుంబాలను, స్థానికులను కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

## సజీవంగా వ్యక్తి సమాధి.. వీధి కుక్కలు రక్షించాయి

### ఉత్తర్ ప్రదేశ్‌లో విచిత్ర ఘటన



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 2: ఉత్తర్ ప్రదేశ్ ఆగ్రాకి చెందిన 24 ఏళ్ల యువకుడిని భూ వివాదంలో నలుగురు వ్యక్తులు సజీవంగా పూడ్చిపెట్టిన తర్వాత తనను వీధి కుక్కలు రక్షించాయని చెప్పాడు. తాను ఉన్న ప్రాంతాన్ని కుక్కలు తవ్వడంతో బయటపడ్డానని ఓ వ్యక్తి విచిత్రమైన వాదన చేశారు. జూలై 18న, ఆగ్రాలోని అర్టోని ప్రాంతంలో అంకిత్, గౌరవ్, కరణ్ మరియు ఆకాష్ అనే నలుగురు వ్యక్తులు తనపై దాడి చేశారని రూప్ కిషోర్ అలియాస్ హ్యాపీ అనే వ్యక్తి ఆరోపించారు.ఎఫ్ఐఆర్ ప్రకారం.. నలుగురు వ్యక్తులు తనను గొంతు నులిమి దాడి చేశారని చెప్పాడు. తాను చనిపోయానని భావించిన వ్యక్తులు తనను గొయ్య తవ్వి పాతిపెట్టినట్లు బాధితుడు వెల్లడించారు. అయితే, అతడిని పూడ్చిపెట్టిన ప్రదేశంలో వీధికుక్కల గుంపు తవ్వడంతో, తనని కొరకడంతో స్పృహలోకి వచ్చినట్లు రూప్ కిషోర్ వెల్లడించాడు. కొంత మంది స్థానికుల సాయంతో ప్రాణాలతో బయటపడినట్లు చెప్పాడు. ప్రస్తుతం అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్లారు. తన కొడుకును నలుగురు దుండగులు తమ ఇంటి నుంచి బలవంతంగా తీసుకెళ్లారని రూప్ కిషోర్ తల్లి ఆరోపించింది. ఈ కేసులో క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతున్నామని, ప్రస్తుతం అరెస్టు నుండి తప్పించుకుంటున్న నలుగురు నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు.


## డబుల్ ధమాకా...ముందుగా వధువు అత్తతో సెక్స్ ..ఆ తర్వాతే పెండ్లంట..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 2: సైన్స్ అండ్ టెక్నాలజీ నానాటికీ పెరుగుతోంది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా మూఢనమ్మకాలనే నమ్ముతున్నారు. ఇక ఇప్పటికీ కొన్ని తెగలైతే చిత్ర-విచిత్రమైన ఆచారాలను పాటిస్తున్నాయి. ఆ సంప్రదాయాలు నేటికీ అమలులో ఉన్నాయ్. అలాంటి కొన్ని ఆచారాలు వినడానికి ఆశ్చర్యకరంగా, షాకింగ్‌గా ఉన్నప్పటికీ.. మనం నమ్మక తప్పదు. అవునండీ.! అలాంటి ఓ తెగలో ఉన్న ఆచారాన్ని ఇప్పుడు మీకు చెప్పబోతున్నాం. ఉగాండాలోని బయాన్‌కోల్ తెగలో పెళ్లికి ముందు అబ్బాయిలు తమ లైంగిక సామర్థ్యాన్ని పరీక్షించుకోవాలి. వరుడి లైంగిక సామర్థ్యాన్ని పరీక్షించే మార్గం వింటే ఒకింత మైండ్ బ్లాంక్ అవ్వడం ఖాయం.ఈ తెగలో ఒక అమ్మాయికి 8 లేదా 9 ఏళ్లు రాగానే పెళ్లి చేసేస్తారు. ఇక ఆ అమ్మాయికి ఏ అబ్బాయి సరిపోతాడో ఎన్నుకునే బాధ్యతను సదరు యువతి ఆంటీ లేదా అత్తగారికి అప్పగిస్తారు. ఇదొకటే కాదు.. కొన్నిసార్లు పెళ్లికి ముందు, వధువు అత్త లేదా వదిన కూడా అబ్బాయి లైంగిక సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. ఆ సమయంలో వధువు అత్త వరుడితో సెక్స్‌లో పాల్గొని.. అతడి లైంగిక సామర్థ్యాన్ని పరీక్షించాలి. ఆ తర్వాతే అతడు వధువుకు సరిపోతాడా.? లేదా.? అని నిర్ధారిస్తారు. ఈ వింత పరీక్షలో వరుడు గెలిస్తేనే పెళ్లి జరుగుతుంది.. లేకుంటే పెళ్లిని రద్దు చేస్తారు. అంతేకాదు దీనితో పాటు వధువుకు సెక్స్ గురించి కొన్ని విషయాలను చెప్పే సంప్రదాయం కూడా ఉంది.మరోవైపు వరుడి లింగనిర్ధారణ తర్వాత, వధువుకు కొన్ని సున్నితమైన విషయాలను చెప్పి, అన్నింటికీ సిద్ధం చేస్తుంది సదరు యువతి అత్త. ఫస్ట్ నైట్ రోజున యువతి వెంట ఆమె ఆంటీ లేదా అత్తగారు వెళ్తారు. కొత్తగా పెళ్లైన జంటకు పలు సూచనలు ఇస్తారు. ఇక నేటికీ ఈ తెగలోని వారు ఈ విచిత్ర సంప్రదాయాన్ని పాటిస్తున్నారు.


## మంచి ఫొటోను అందించినందుకు థ్యాంక్స్ కమలా..

### హారిస్‌పై డొనాల్డ్ ట్రంప్ విమర్శల దాడి




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 2: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌పై రిపబ్లికన్ క్యాండిడేట్ డొనాల్డ్ ట్రంప్ విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు. కమలా భారతీయురాలా? లేక నల్ల జాతీయురాలా? అని ట్రంప్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. హారిస్ భారతీయురాలని తనకు తెలుసని, ఆమె కొన్నేళ్ల క్రితం నల్ల జాతీయురాలిగా మారే వరకు ఆమె నల్లజాతీయురాలనే విషయం తెలియదని చెప్పారు. ఇప్పుడు హఠాత్తుగా నల్ల జాతీయురాలిగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. దీనికి కొనసాగింపుగా తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో కమలా హారిస్‌కు చెందిన ఓ ఫొటోను ట్రంప్ షేర్ చేశారు. చాలా ఏండ్ల క్రితం మీరు మంచి ఫొటోను షేర్ చేసినందుకు ధన్యవాదాలు కమలా. భారతీయ వారసత్వం పట్ల మీ ఆప్యాయత, స్నేహం, ప్రేమ ప్రశంసించదగినవి అంటూ వ్యాఖ్యానించారు. కాగా, చక్కని చీరకట్టులో ఉన్న కమలా హారిస్.. చిరునవ్వులు చిందిస్తూ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆ ఫొటో కనిపించారు. షికాగోలో జరిగిన నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బ్లాక్ జర్నలిస్ట్స్ కన్వెన్షన్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. గతంలో భారతీయ వారసత్వం గురించి చెప్పుకున్న ఆమె అకస్మాత్తుగా నల్లజాతి వైపు మలుపు తిరిగారని, ఎవరైనా దానిని పరిశీలించాలన్నారు. న్యాయవాదిగా ఆమె బార్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని, పాస్ అవుతానని కూడా ఆమె అనుకోలేదని, ఆ తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదని ఎద్దేవా చేశారు. అయితే దీనిపై కమలా హారిస్ గట్టిగే బదులిచ్చారు. ట్రంప్ మళ్లీ తన పాత విభజన సిద్ధాంతాన్నే ముందుకు తెస్తున్నారని, అగౌరవపరిచే ధోరణి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ట్రంప్ లాటి నాయకులను తాను చాలామందిని చూశానంటూ విమర్శలు గుప్పించారు.

## నాతో సెక్స్ చేస్తావా లేదా ఫ్లైట్ డోర్ ఓపెన్ చేయమంటావా..?.. మహిళా సిబ్బందిపై వ్యక్తి 'వికృత' ప్రవర్తన




ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 2: అమెరికా న్యూజెర్సీలో ఓ వ్యక్తి అనుచిత ప్రవర్తన విమానం అత్యవసరంగా ల్యాండింగ్ కావడానికి కారణమైంది. అమెకన్ ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రయాణిస్తున్న 26 ఏళ్ల ఎరిక్ నికోలస్ గాప్కో ప్రవర్తన కారణంగా విమాన సిబ్బందితో పాటు ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. జూలై 18న సీటెల్ నుంచి డల్లాస్ వెళ్తున్న విమానంలో, విమానంలో మహిళా సిబ్బంది తనతో సెక్స్ చేయాలని ప్రతిపాదించాడు. విమానం గాలిలో ఉండగానే అతను డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. చివరకు అతని వికృత ప్రవర్తన కారణంగా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయినట్లు న్యూయార్క్ పోస్ట్ వెల్లడించింది.సదరు వ్యక్తి విమానం ప్రయాణం మధ్యలో తన చొక్కాను తీసేసి, ఫ్లైట్ అటెండెంట్‌ని సెక్స్ కోసం ప్రపోజ్ చేశాడు. ఇతర సిబ్బందిని తిడుతూ, కొట్టాలని ప్రయత్నించాడు. విమాన సిబ్బందితో పాటు ప్రయాణికులపై దాడికి పాల్పడ్డాడు. దీంతో ఇతర ప్రయాణికులు గాప్కోని బలవంతంగా పట్టుకుని కాళ్లను కట్టేసి, విమాన సిబ్బందికి సాయం చేశారు. దీంతో విమానం సాల్ట్ లేక్ సిటీలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతను తన సీటులో ఉండటానికి విమాన సిబ్బంది సూచనలను పాటించడంలో విఫలమయ్యాడని, ప్రయాణికుల భద్రతను ప్రమాదంలో పడేశాడని అతడిపై అభియోగాలు మోపింది. కోర్టు ముందు అతను గురువారం హాజరయ్యాడు.

## టీవీ ఎక్కువగా చూస్తున్నారని మందలించినందుకు....తల్లిదండ్రుల్ని కోర్టుకీడ్చిన పిల్లలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 2: సాధారణంగా ఏ ఇంట్లో అయిన పిల్లలు ఎక్కువ సేపు టీవీ చూసినా, మొబైల్‌తో కాలక్షేపం చేసిన తల్లిదండ్రులు తిట్టడం, హెచ్చరించడం కామన్. అయితే, మధ్యప్రదేశ్ ఇండోర్‌లో ఇలాగే తల్లిదండ్రులు తమ కూతురు, కొడుకుని తిట్టారు. ఆ తర్వాత తమపై పోలీస్ కేసు నమోదైందని ఆశ్చర్యం వ్యక్తం చేయడం ఆ తల్లిదండ్రుల వంతైంది. ఈ గొడవ కోర్టుకు కూడా చేరింది. ఈ ఘటన అక్టోబర్ 25,2021లో జరిగింది. దంపతుల కుమార్తె(21), కుమారుడు(8) నగరంలోని చందన్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ తల్లిదండ్రులు తమను కొట్టారని ఆరోపించారు. ఇదే కాకుండా తల్లిదండ్రులపై ఏడేళ్ల వరకు శిక్ష పడే అభియోగాలను మోపారు. ఐపీసీ సెక్షన్లు 323 (స్వచ్ఛందంగా గాయపరచడం), 342 (తప్పుగా నిర్బంధించడం), 294 (అసభ్యకరమైన మాటలు చెప్పడం), 506 (నేరపూరిత బెదిరింపు), మరియు 34 (సాధారణ ఉద్దేశ్యం), అలాగే సెక్షన్లు 75 (పిల్లల పట్ల క్రూరత్వం) మరియు జువెనైల్ జస్టిస్ చట్టం యొక్క 82 (శారీరక శిక్ష) కింద కేసులు నమోదు చేశారు. తల్లిదండ్రుల తరుపున కోర్టులో వాదించిన న్యాయవాది ధర్మేంద్ర చౌదరి తన వాదనల్ని వినిపిస్తూ, హైకోర్టు విచారణపై మధ్యంతర స్టే ఇచ్చారని చెప్పారు. తల్లిదండ్రులు కేవలం సాధారణ క్రమశిక్షణను పాటించారని, అన్ని ఇళ్లలో కూడా పిల్లలు ఎక్కువ సేపు మొబైల్ చూడటం, టీవలు చూడటం వంటివి చేస్తే మందలించడం సాధారణంగా జరుగుతుందని చెప్పారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఆయన వాదించారు. పిల్లలు మొబైల్, టీవీలకు అలవాటు పడిన ప్రతీ ఇల్లు కూడా ఇబ్బంది పడుతోందని, పిల్లల్ని తిట్టడం మామూలే అని ఆయన చెప్పారు. తల్లిదండ్రుల్ని కోర్టుకీడ్చినప్పటి నుంచి పిల్లలు ఇద్దరూ వారి అత్త వద్ద నివసిస్తున్నారు.

## కేంద్ర మంత్రిని కూర్చోమన్న స్పీకర్ ఓం బిర్లా.. ఎందుకంటే?



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 2: లోక్‌సభ సమావేశాల్లో అరుదైన సంఘటన జరిగింది. ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి స్పందించారు. అయితే ఆ ప్రశ్న అర్థం కాకపోవడంతో ఆయన శాఖకు సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకున్న స్పీకర్ ఓం బిర్లా సీటులో కూర్చోవాలని ఆ మంత్రికి చెప్పారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో రాజస్థాన్‌లోని కరౌలీ-ధోల్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ భజన్ లాల్ జాతవ్, జాతీయ రహదారి ప్రమాణాల గురించి ప్రశ్న అడిగారు. తన పార్లమెంటరీ నియోజకవర్గంలో మూడు పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, వాటి రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించే యోచన కేంద్ర ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. కాగా, కేంద్ర రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రి అజయ్ టామ్టా ఈ ప్రశ్నపై స్పందించారు. ఒక ఎంపీ మహారాష్ట్ర గురించి ప్రశ్న అడిగినట్లు తెలిపారు. ప్రతిపక్షం స్పందిస్తూ మహారాష్ట్ర కాదు రాజస్థాన్ అని అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఆ ప్రశ్న గురించి మంత్రికి తెలియజేశారు. అయితే 2014కు ముందు ఆ తర్వాత జాతీయ రహదారులకు సంబంధించిన సమాచారాన్ని మంత్రి చదివారు. 2014 నాటికి 91,281 కిలోమీటర్ల జాతీయ రహదారి ఉండగా, ప్రధాని మోదీ హయాంలో 1,41,136 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. దీంతో ఎంపీ అడిగిన ప్రశ్న మంత్రి అజయ్‌కు అర్థం కాలేదని స్పీకర్ గ్రహించారు. కేంద్ర మంత్రిని కూర్చోమని ఆయన సైగ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## మోదీ పాపులారిటీకి ఎదురులేదు.. గ్లోబల్ లీడర్స్ జాబితాలో ఫస్ట్ ప్లేస్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 2: ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో, వరసగా మూడోసారి ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్ష పార్టీలన్నీ జట్టు కట్టి ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ, బీజేపీ సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధాని మోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతో పాటు అటు అమెరికాతో స్నేహ సంబంధాలని కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఇజ్రాయిల్-హమాస్, ఉక్రెయిన్-రష్యా యుద్ధాలు జరుగుతున్న ఈ సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్‌లో, ప్రజాదరణలో ప్రధాని నరేంద్రమోదీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోదీ మరోసారి 69 శాతం ఆమోదం రేటింగ్‌లతో అత్యంత ప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవల సర్వే పేర్కొంది.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



శనివారం 03 ఆగస్టు 2024

చూసి మురావ్వాలే

# కొత్త మూవీలో డిఫరెంట్ లుక్‌లో విజయ్ దేవరకొండ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంతో విజయ్ దేవరకొండ ఓ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'వీడీ 12' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీ నుంచి తాజాగా విజయ్ లుక్‌ను చిత్రం యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వీడీ 12' ఫస్ట్ లుక్‌తో పాటు విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2025 మార్చి 28న విడుదల చేస్తున్నట్టు తెలిపారు."అతని విధి అతని కోసం వేచి ఉంది. తప్పులు.. రక్తపాతం.. ప్రశ్నలు.. పునర్జన్మ.." అంటూ షేర్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ డిఫరెంట్ హెయిర్ స్టైల్, ముఖంపై రక్తపు మరకలు, పొడవాటి గడ్డంతో కనిపిస్తున్నాడు. స్టన్నింగ్‌గా కనిపిస్తున్న ఈ పోస్టర్ మూవీపై అంచనాలు అమాంతం పెంచేసిందనే చెప్పాలి.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాయి. అలాగే ఈ చిత్రానికి తమిళ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నాడు.




## నెమ్మదిగా అనసూయలా మారిపోతున్న హరితేజ.. లేటెస్ట్ ఫొటోస్ చూస్తే మతిపోవడం పక్కా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: యాంకర్ హరితేజ ఇన్ స్టా గ్రామ్ లో లేటెస్ట్ గా షేర్ చేసిన ఫొటోస్ చూసి నెటిజన్లు అవాక్క వుతున్నారు. చూ స్తుంటే నె మ్మదిగా అన సూయలా మా రిపోతోందే అం టూ కామెంట్స్ పోస్ట్ చేస్తు న్నారు....



# ఎన్టీఆర్ 'దేవర' నుంచి సూపర్ అప్‌డేట్..

## రొమాంటిక్ సాంగ్‌కు డేట్ ఫిక్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్. సెప్టెంబర్ 27న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాల్లో వేగం పెంచింది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఒక మాస్ సాంగ్, గ్లింప్స్ తో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా సెకండ్ సింగిల్ కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చింది. ఆగస్టు 5 తేదీన ఈ పాటను విడుదల చేయనున్నట్లు ఓ సరికొత్త పోస్టర్‌గా ద్వారా వెల్లడించింది. ఇది ఓ రొమాంటిక్ మెలోడీ సాంగ్ అని తెలుస్తోంది.

ఇక దేవరలో పాటలు రాసిన రామజోగయ్య శాస్త్రి ఇటీవల తన ట్విట్టర్ లో.. 'తంగం అంతరంగం.. హాయిగా.. ఉయ్యాలూగుతున్నట్టుంది..' అనే లిరిక్స్ రాసి ఇప్పుడే విన్నాను. త్వరలోనే వచ్చేస్తుందిలే అని పోస్ట్ చేసారు. సో రెండో పాట రిలిక్స్ ఇవేనంటూ అంటున్నారు. ఈ సాంగ్ కోసం ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తునారు. అనిరుధ్ ఈ సినిమాకు మ్యూజిక్ ఇస్తున్న సంగతి తెలిసిందే.






## సమంత లేటెస్ట్ ఫోటోలు.. బ్లాక్ అండ్ వైట్‌లో యాక్టివ్‌గా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: టాలీవుడ్ నటి సమంత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్‌లో దిగిన ఫొటోలను పోస్ట్ చేసింది.

## పైట తీసేసిన కుమారి.. ఘాటు షోతో కవ్విస్తోన్న హీరోయిన్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంతో మంది హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. కానీ, అందులో కొందరు మాత్రమే కుర్రాళ్లకు క్రష్‌లుగా మారి హైలైట్ అవుతున్నారు. అలాంటి వారిలో యంగ్ హీరోయిన్ హెబ్బా పటేల్ ఒకరు. ఈ చిన్నది తాజాగా కొన్ని ఫొటోలను వదిలింది.



## బట్టలున్నా లేనట్లు అర్జున్ రెడ్డి పిల్ల హాట్ షో.. ఈ కేక పుట్టించే లా ఫొటోలు !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: ఈ దశాబ్ద కాలంలో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి చాలా మంది అమ్మాయిలు హీరోయిన్లుగా పరిచయం అయ్యారు. అయితే, అందులో చాలా అంటే చాలా తక్కువ మంది మాత్రమే మొదటి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించారు. అందులో షాలినీ పాండే ఒకరు. ఈ పిల్ల తాజాగా కొన్ని పిక్స్ వదిలింది. వాటిపై మీరే లుక్కేయండి.





## జిమ్‌లో కీర్తి సురేశ్ కసరత్తులు.. ఇంకెంత బరువు తగ్గుతావ్..

### చబ్బీగా ఉంటేనే బాగుంటారంటున్న ఫ్యాన్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 2: కీర్తి సురేష్ హీరోయిన్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ వారంలో చేసిన పనులు ఇవేనంటూ ఫోటోస్ డంప్ చేసింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.